# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్య పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.*

******************************************************************************



******************************************************************************

PICNIC : JULY 7,84 : P.3 & BCT TRUST MEETING : JULY 8,84 & PAGE 9 కూచిపూడి నృత్యప్రదర్శన : June 23,'84, వివరాలు 12వ పేజీలో

******************************************************************************

TFAS
C/O Dr. R.K. JONNADA
77 HILLCREST DRIVE
MORRISTOWN, N.J. 07960

FIRST CLASS

TO:

JUNE 1984 /4

**Board of Trustees**
**1984 - 1986**

*President*
Dr. Rama K. Jonnada
(201) 267-1764

*Vice President*
Mrs. Bharathi Kondisetti
(201) 328-0759

*Secretary*
Mr. Rammohan Ammanamanchi
(201) 251-8326

*Treasurer*
Dr. Muralikrishna Akkapeddi
(201) 267-7424

**Committee Chairpersons**

*Cultural*
Mrs. Vijaya Chalikonda
(201) 873-2420

*Educational*
Mr. Sankara Rao Polepalli
(201) 445-3279

*Literary*
Dr. K.V. Rao
(212) 886-4647

*Philanthrophic*
Dr. Raja Rao Bandaru
(201) 251-3945

*Social*
Mrs. Jagadamba Bangaru
(201) 780-2292

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

**TELUGU JYOTHI**

సంపుటి: 1 జూన్ '84 సంచిక: 6

## మా మాట

పాఠక మిత్రులకు నమస్కృతులు. మే 19వ తేదీన న్యూయార్క్ హిందూ దేవాలయములో శ్రీ దామా వెంకయ్య దంపతుల ఆధ్వర్యమున, మన సంఘము తరఫున జరిగిన శ్రీ సత్యనారాయణ వ్రతమునకు సుమారు 250 మంది ఆహూతులు హాజరయి సభను జయప్రదము గావించినారు. ఈరీతిగానే ప్రతి సంవత్సరము ఒక సంప్రదాయ కార్యక్రమమును ఏర్పాటు చేస్తే బాగుంటుందేమో ననిపించింది. ఇటువంటి కార్యక్రమమును మన సభ్యుల ఆధ్వర్యం క్రింద మన కళాసమితి తరఫున జరుపవచ్చు కదా? మీ అభిప్రాయములను తెలుపండి. ముందు నిర్ణయం తీసుకోవచ్చును. త్వరలో తెలుపుతారుగా!

— రామకృష్ణ జొన్నాడ.

---

మే 19న జరిగిన సత్యనారాయణ పూజ కార్యక్రమమును శ్రీ వేదాల రంగాచార్య స్వామిగారు సవ్యంగా జరిపించారు. శ్రీ ముక్కవిల్లి సత్యనారాయణమూర్తి గారు ఇంగ్లీషులో కథను వ్రత ప్రాశస్త్యమును వివరించారు. తరువాత జరిగిన సాంస్కృతిక కార్యక్రమమున చిరంజీవులు అనూప్ కౌల, ఉషరఘునాథ్ (గాత్రం), శ్రీమతి అంబారావు గారి శిష్యురాండ్రు కుమారి లీల రామనాథం, కుమారి అనూరాధ వెంపటి, కుమారి కృష్ణ దామా (వీణ), శ్రీమతి సేమంతిని కౌల, శ్రీమతి రేలా కౌల్, శ్రీమతి ప్రభ రఘునాథ్, కెనెడానుండి అతిథులు శ్రీమతి మంజు సంకురాత్రి గారలు పాల్గొన్నారు. ఈ సందర్భాన విందుభోజనంతో కార్యక్రమము ముగిసింది.

---

MATRIMONIAL

Proposals are invited from Permanent Residents around 45 for a graduate, never married lady, Civil Servant in India, now in New York. Willing to settle in U.S. Close relatives well-settled in the U.S.
CONTACT: Mr. P. DAYANIDHI, (212) 341-0080)

---

ముఖచిత్రం: "నట్టనడి సంద్రాన నావ నిలుసుండాది"
చిత్రకారుడు: శ్రీ కృష్ణ వేమూరి, పిస్కాటవే, న్యూజెర్సీ.

---

ఈ సంచికలో ప్రచురణార్థము రచనలు కావాలి. అదే విధముగా ముఖచిత్రమునకై బొమ్మలు కూడా కావాలి. చిత్రరచయితలు తమ చిత్రములను, రచనలను ఈక్రింది చిరునామాకు పంపించండి.

DR. Kidambi Raghunath, 1 WOOD LAKE DRIVE,
PISCATAWAY, NJ 08854; (201) 463-0876.

HOME VIEWING HAPPINESS FROM

hvi

**Home Video (India) Pvt. Ltd.**

FOR BEST QUALITY ORIGINAL

VIDEO CASSETTES

OF HINDI & REGIONAL FILMS

Sole Distributors for
North America:
N. SETHIA (N.Y.), INC.
310 Madison Av. Suite 704
New York, NY 10017.
(212) 557-1114/1115

01845I284

WITH THE BEST COMPLIMENTS FROM:

V E N K A T A S. G O R T I

ATTORNEY AT LAW

349 East 149th Street

Suite 710

BRONX, NY 10451.

(212) 292-4403

01845I284

YOUTH FORUM

K.V.R.

## TELUGU JYOTHI'S 20 QUESTIONS

(In this section, every month 20 questions of genereal knowledge will be given and answers provided. Some are intersting, some tricky, some are mind teasers. Readers are requested to contribute with answers and references to the Editor).

1. Why are bananas, tomatoes etc plucked while green ? Give at least 3 reasons.
2. When, how and who 'discovered' the food item sandwiches ?
3. Name at least 4 metals (coomonly known) heavier than lead.
4. What animals become sick by overeating ?
5. Can rodents, like mice and bandicoots cut metal bars ?
6. Catgut is used for muscial instruments, tennis rackets, and in suturing wounds. Where is it obtained from ?
7. Football is made up of ....... what ?
8. We all know that the moon rotates around the earth and the earth rotates around the Sun. Is the Sun stationary ?
9. Is it possible to "freeze to death" in open air near the Equator ?
10. All of us know about Taj Mahal. When was it built ?
11. All French Kings and Emperors go by their 'numbers', like Louis the first, second, third etc and later Napoleon the first, second etc. Which one of the Kings and Emperors NEVER ruled France, although they had the title ?
12. What is the significance of a 'ring' around the moon when the weather has been clear ?
13. Diamond is the toughest stone to cut. Yes or No ?
14. Mice eat about half their weight of food everyday - yet, they are not 'overweight'. Why ?
15. Which is the largest island in the world ?
16. When was Space Age inaugarated ?
17. What is the length of a 'moon day' ?
18. What will be your weight on the Moon ?
19. What is the 'escape velocity' from the Moon ?
20. Who invented the Atom Bomb ?

Answers on Page nos.8,9

Like last time

### Billion Dollar Question*

The equation 101 - 102 = 1, does not appear right. By altering the position of ONLY one number or sign can you make it sensible ?

* This is a tricky question. Think carefully, and you can do it !

Answer to last month's Billion dollar Question :

Q : What two numbers, neither containing a zero, when multiplied together equals exactly 1,000,000,000 ?

A : If 1,000,000,000 can be represented as $10^9$, then it can be represented as $(2 \times 5)^9$, or $2^9 \times 5^9$ or 512 multiplied by1,953,125 equals 1 billion.

******PICNIC FOR THE YOUTHS, BY THE YOUTHS AND OF THE YOUTHS*****COME IN LARGE NUMBERS******

The Telugu Association of Youths has planned for a PICNIC at BEAR MOUNTAIN PARK, NEW YORK, on JULY 7, 1984, SATURDAY. The youths, above 12, will assemble at a central location and are transported to the park by vans and cars accompanied by adults. Those who cannot assemble at the location (to be announced later) should make their own arrangements so as to reach the park at 11 AM. A nominal charge for the food and prizes will be collected. At the park games (Baseball, Sac race, 3 legged race, volleyball) and other activities are planned. Roller Skating (25¢ with own skates, $1.25 skates rental, 10¢ for storing shoes), Swimming Hiking, Mini Zoo, Row boat paddling (4 for $5.00) are also available. Families are welcome to join. Snacks will be made available for the youths. Families make their own arrangements for food. Further details are being worked out. THOSE WILLING TO JOIN MAY CONTACT: Madhu,(201) 267-1764: Usha,(201) 463-0876; Madhavi,(201) 238-2768: Lakshmi, (212) 886-4647: Kalyani, (212) 723-4641. YOUR SUGGESTIONS ARE ALWAYS WELCOME.

పై వనవిహారము పెద్దలకు, కుటుంబములకు కూడా. పాల్గొనదలచినవారు : డా. రామకృష్ణ గారిని: (201) 267-1764 ను పిలవండి.

# ఆంజనేయ భక్తులు:

**కాలేజిలో బి. యే. చదువుతున్న రమ్య గదిముందు వీధిలోని జనం అమాంతంగా గుమిగూడారు.**

**"అమ్మో! వాయనోయ్! ఆ.... రక్షించండి, హెల్ప్" కేకలు వినబడుతున్నాయి లోపలనుండి.**

**"ఆడపిల్లలు బతికేదెలా?"**

**"పట్టపగలే అత్యాచారమా!"**

"ఈ అఘాయిత్యాలకు అంతు లేదా!"

"ఆ! రౌడీ రంగడే అయుంటాడు."

"మెల్లిగా మాట్లాడు—వాడసలే పొగరుబోతు!" గదిలో జరుగుతున్న సంఘటనను దివ్యదృష్టితో చూచినట్లూ. తలుపులు మేసివున్న గదిముందు చేరిన జనం తలకొక రకంగా వర్ణించసాగారు.

ఎదురింట్లో వుంటున్న కాలేజీ స్టూడెంట్ కామరూప్ బలంగా తన్నేసరికి గది తలుపులు తెరుచుకున్నాయి.

గది లోపలకు వెళుతున్న తన భర్తను వారిస్తూ "రంగడి చేతిలో ఎప్పుడూ కత్తుంటుంది. లోపలకు వెళ్ళకు" అంది ఒకామె!

అంతా గప్‌చుప్‌గా నుల్చుని చూస్తుండగా మనిషిలా నడుచుకుంటూ "గుర్...మని శబ్దం చేస్తూ చియ్యబలిసిన మర్కటరాజమొకటి బయటకు వచ్చి గుంపును చూచి. నిజ స్వరూపం చూపాలనో ఏమో. ఒక్క గంతులో ఎగిరి పక్కనున్న వేప చెట్టు కొమ్మమీదకు దూకింది.

"అరి! కోతా?"

"నేనింకా ఏమిటో అనుకున్నా!"

"ఇందుకేనా అన్ని అరుపులు పెట్టిందీ!?"

"ఆ! చోద్యం కాకపోతే ఏమిటీ? యీ కాలం పిల్లలు మరీ సుతారం పోతారు"

తలో కామెంటూ విసిరి ఎటువాళ్ళటు వెళ్ళిపోయారు.

జనం ఎటువాళ్ళటు వెళ్ళిపోయాక పదేళ్ళ కుర్రవాడొకడు గులకరాయి తీసి గురిచూసి కోతికేసి కొట్టాడు. గురి తప్పకుండా వెళ్ళి కోతికి తగిలింది రాయి!

చెట్టుమీదనుండి చెంగున గెంతి కుర్రవాడికి గట్టిగా తొడపాశంపెట్టి మళ్ళీ చెట్టెక్కింది కోతి: కోతిగోళ్ళు తగిలి లేత చర్మం చిట్లి రక్తం కారసాగింది! ఏదో ఉబుసుపోక రాయి విసిరిన కుర్రాడు రక్తం చూచి బెంబేలుపడి "అయ్యబాబో! కండపీకింది!" అంటూ పొలికేకలు పెడుతూ చిందులుపెట్ట సాగాడు!

మళ్ళీ వీధిజనం అంతా పోగయ్యారు! ఈసారి కోతిని తేలికగా చూడలే దెవరూ!

అదెక్కడ విని మీదపడుతుందో అన్నట్లు నెమ్మదిగా చెవులు కొరుక్కోసాగారు.

గాయానికి కట్టు కట్టించడానికి కుర్రాడిని హాస్పిటల్‌కు తీసుకునివెళ్ళారు!

కాలేజీ స్టూడెంటు కామరూప్ అద్దెకుంటున్న ఇంటాయన పెదవచెల్లెలు వైష్ణవి డాబామీద పడుకుంటుంది రాత్రిపూట.

"కింద గాలి ఆడక డాబాపైన పడుకుంటున్నా" అంటుంది గాని ఆమె పైన పడుకోటానికి కారణం గాలి కాదని అందరకూ తెలుసు.

అంతా నిద్రపోయాక పిల్లిలా వస్తాడు కామరూప్ డాబాపైకి! ఎవరూ నిద్ర లేవకముందే వెళ్ళిపోతాడు.

ఆ రోజు రాత్రి కూడా వైష్ణవి డాబామీద పరుపు పరుచుకుని పడుకుంది.

కామరూప్ వచ్చేలోపు ఒక్కోసారి కునుకు తీస్తుందామె. అలాగే మగత నిద్ర పట్టించా రోజు.

కితకిత పెట్టినట్లుంటే కండ్లు మూసుకొనే "చాల్లే సరసం! యిందాక హీరోలా రమ్య గదిలోకి వెళితివే? అయినా దానికి సిగ్గుండక్కర్లా? కోతిని చూచి అంత గోల చేయాలా?" అంటూనే కళ్ళు తెరచి చూచి పెద్దగా కేకలు వేయసాగింది. "చచ్చాన్రో దేవుడో" అంటూ! ఇంట్లో వున్న వాళ్ళంతా పరిగెత్తుకు వచ్చి స్పృహలేని వైష్ణవిని కిందకు తీసుకొనివెళ్ళారు!

రాత్రిపూట ఆరుబయట పడుకోవటానికిగాని, రోడ్డుమీదకు రావటానికిగాని సాహసించడం లేదెవరూ!

కోతి విడిదిచేసిన వేపచెట్టు ఛాయలకే పోకుండా తప్పించుకు తిరుగుతున్నారు.

కానీ ప్లీడరు కాంతయ్యగారి అల్సేషియన్ కుక్క-తింటూన్న మాంసంముక్కను లాక్కోవటానికి ప్రయత్నించిందని కోతి వెంటపడింది పొద్దున్నే!

ఒక్కొ యింట్లో దూరి అద్దం వచ్చిన వాళ్ళందరనూ గీరి చివరకు ఎలాగయితేనేం మళ్ళీ వేపచెట్టు ఎక్కి కూర్చుని తీరికగా ఆల్సేషియన్ కుక్కను వెక్కిరించసాగింది!

ఆ రోజు ఆ బజారులో పది మంది హాస్పిటల్‌కు వెళ్ళి కుట్లువేయించుకోవాల్సి వచ్చింది.

కట్లు కట్టారు గాని అంతమందికి రేబీస్ రాకుండా "ఏంటీ రేబీస్ వాక్సిన్" ఇవ్వటానికి స్టాకు లేకపోయింది గవర్నమెంటు హాస్పిటల్‌లో!

బజారులో వాక్సీను దొరకదు! ప్రజల్లో గగ్గోలు పుట్టింది!

ఈ కోతినిలా వదిలితే లాభంలేదని అంతా కలిసి పోలీసు స్టేషన్‌కు వెళ్ళారు.

సి.ఐ. సాదత్ హుసేన్ అంతా విన్నాక "ఇది మా స్టేషన్ పరిధిలోకి రాదు! అయినా నేను కోతిని కాల్చివేస్తే ఈ మియా ఆంజనేయవతారాన్ని ఖూనీ చేశాడు! బదిలీ చేయండి" అంటూ పితూరీలు చేస్తారు! అందువలన దయచేసి నన్నేమీ అడగకండి" అన్నాడు.

గుంపు వెళ్ళి మునిసిపల్ ఛైర్మను గారింటి ముందు ఆగారు.

"రామారావుగారూ! మీరే రక్షించాలి! కోతి మా బజారులో వాళ్ళందరనూ చీల్చి చెండాడుతూ వుంది" అన్నారు.

"తప్పు! సాక్షాత్తు ఆంజనేయుడ్ని అలా అనకూడదు" అన్నాడు ఛైర్మన్ రామారావు.

"అదేమిటి సార్. ఆంజనేయావతారం అయితే అంతమంది నెందుకు కరుస్తుంది?" అన్నాడొకడు.

"దుష్ట శిక్షణకు అలా బయల్దేరుతాడు ఆంజనేయుడు" అని మళ్ళీ "ఆంజనేయావతారానికి అపకారంచేస్తే పుట్టగతులుంటయ్యా మళ్ళీ ఎలక్షన్లో నాకు హిందువెవరన్నా ఓటు వేస్తారాని?" అన్నాడు ముందుచూపు గల కాలజ్ఞానిలా ఛైర్మన్ రామారావు.

ఆ రోజుకి వేడి చల్లబడి ఎవరి యిళ్ళకు వారు వెళ్ళారు!

* * *

కామరూప్‌కు యోగాసనాలు వేసే అలవాటుంది. రోజూ అరగంటసేపు వివిధ ఆసనాలూ ప్రాక్టీసు చేసికొని తర్వాత స్నానం చేస్తాడు.

రోజూలానే శీర్షాసనం వేసి కళ్ళు మూసుకున్నాడు. ఎవరో గదిలోకి వచ్చినట్లనిపించింది! 'వైష్ణవి యిలా పట్టపగ్గా గదిలోకి రాదే' అనుకుంటూ కళ్ళు తెరిచాడు!

ఎదురుగా శీర్షాసనం వేసుకొని వుంది కోతి.

బాలెన్సు తప్పిన కామరూప్ శరీరం "ధభ్" మని నేలకూలింది.

హృదయవిదారకంగా పెట్టిన కేకలకు జనం పరిగెత్తుకు వచ్చారు!

తర్వాత ఎంతోసేపటికి కాని అతను మామూలు మనిషవలేదు!

రౌడీ రంగడుండేది ఆ వీధి చివరేన్! ఇరుగూపొరుగూ వాళ్ళొచ్చి "రంగా! ఈ కోతి ఆగడాలు మితిమీరిపోతున్నాయి! ఎవరూ నిర్భయంగా బయటకు రాలేకపోతున్నాం" అంటూ మొరపెట్టుకున్నారు.

"ఏమిటి? ఏదో పెద్దపులిని చూచి భయపడ్డట్టు అలా భయపడ్తారు?" అన్నాడురంగ.

"ఏమో బాబూ! పెద్దపులి వంక అయినా తిరిగి చూడగలమేమోగాని ఈ కోతిని చూడాలంటేనే గుండె గుబగుబలాడుతున్నది!" అన్నారు.

"ఏమిటి? కోతిని చూచి భయం దేనికి? పదండి చూద్దాం!" అంటూ కోతి వున్న చెట్టు దగ్గరకు బయల్దేరాడు. అతని చేతిలో సాముచేసే దుడ్డుకర్ర వుంది.

"రంగా దగ్గరకు వెళ్ళకు! మీద పడి పీకుతుంది" అన్నారు.

"ఈ రంగడు కర్రసాము చేస్తుంటే పిస్టల్ గుండు కూడా వంటికి తగలదు! ఈ కోతి ఒక లెక్కా?" అంటూ కర్రతో వలయాలుగా సాముచేయసాగాడు రంగడు.

కొంచెం సేపు వినోదం చూచినట్లూ చూచి చటుక్కున ఎగిరి రంగడి నెత్తిన దూకింది కోతి.

అంత పెద్ద రౌడీ మన్నుకరచి పొలికేకలు పెట్టాడు! అతన్ని రక్షించటానికి రోడ్డు మీద ఎవరూ మిగలలేదు!

అంతా కలసి 'పోలో' మంటూ సబ్ కలెక్టరుగారి యింటికి బయల్దేరారు! వాళ్ళలో రంగడూ, కామరూప్ కూడా వున్నారు! గేటుదగ్గర ప్యూన్‌తో ఘర్షణపడుతున్న వాళ్ళందరనూ లోపలకు పిలిపించాడు సబ్ కలెక్టరు! కొత్తగా ఐ.ఎ.యస్. సెలక్షన్‌లో వచ్చాడతను. అతని దగ్గరే నిలబడి వున్నాడు ఆఫీసు క్లార్కు. ప్రజలతో సత్సంబంధాలు పెట్టుకోవడం మంచిదని ట్రైనింగ్‌లో చెప్పారు! ఇంత ఆదుర్దాతో అంతమంది ప్రజలొచ్చారంటే విషయం ఏమిటో తెలిసికోవాలనిపించిందతనికి!

కోతి ఆగడాలు ఏకరవుపెట్టారు జనం!

"అది మామూలు కోతికాదు రౌడీకోతి!" అన్నాడు రంగడు! "మద మెక్కిన కోతి" అన్నాడు కామరూప్

"అలాగా అయితే ఇప్పటివరకూ పోలీసులేం చేస్తున్నారు?" అంటూ ఎస్.పి.కి ఫోన్ చేశాడు సబ్ కలెక్టరు.

"షూట్ చేయటానికి పర్మిషన్ కావాలా- సరే పర్మిషన్ సంగతి నేను చూచుకుంటాను. దాన్ని ఈ రోజే షూట్ చేసెయ్యండి" అన్నాడు ఫోన్‌లోనే.

జనం అంతా సంతోషంగా తలలూపారు! తమని బాధిస్తున్న భయంకర సమస్య ఇంత తేలికగా పరిష్కారం కావడం వాళ్ళకు సంతోషం కల్గించింది!

ఇంటి లోపల నుంచి కబురు వస్తే వెళ్ళాడు సబ్ కలెక్టరు. ఈమధ్యనే వివాహం అయిందతనికి.

అరగంట తర్వాత బయటకు వచ్చాడు. "మా ఆవిడ చిన్నప్పుడు వాళ్ళ తమ్ముడు చిన్న కోతిపిల్లను ముచ్చటకు పెంచుకుందామని తల్లి కోతి ఆహారానికి వెళ్ళినప్పుడు చూసి తెచ్చుకొన్నాడు ఆరోజు సాయంత్రానికి కొన్ని వందల కోతులు వాళ్ళ మేడను చుట్టుముట్టి నానా భీభత్సం చేశాయి. తోటలో చెట్లన్నీ పీకిపెట్టాయి. అష్ట దిగ్బంధనం చేసినట్లూ యింట్లోకి ఎవరినీ రానీయకుండా ఎవరినీ బయటకు పోనీయకుండా అయిపోయింది! విషయం అర్థంచేసుకొన్న పనివాడు కోతిపిల్లను వదిలేశాడు! అయినా రాముదంతు వదిలిపోలా! తర్వాత వారం రోజుల వరకూ మా బావమరిది బయటకు రాలా.

ఏదో రోజు అద్దాలు వేసి వున్న కారులో బడికి బయల్దేరాడు! అన్ని వందల కోతులూ కారుమీద పడి నానా కంగాళీ చేశాయి! చివరకు ఎలాగో అతి కష్టం మీద అతన్ని లోపలకు తీసుకువచ్చారు గాని వళ్ళంతా చీరి పెట్టేనయ్ కోతులు.

ఇప్పుడు నేనీ కోతిని కాల్చడానికి ఆర్డరు యిస్తే కొన్నివేల కోతులు—ఈ ఊరి చుట్టు పక్కల నుంచి వచ్చిపడి నన్ను పీకి పెడతాయని చెప్పింది మాఆవిడ" అన్నాడు.

"సార్ అయితే ఆ కోతి ఆగడాలు భరించాల్సిందే నంటారా?" అంటూ రౌడీ రంగడు బేలగా అన్నాడు.

"సార్! అమ్మగారు చెప్పింది నిజం! గుంటూరులో ఒక మందులషాపతను కొట్లో ఆగం చేస్తోందని కోతినికాల్చేశాడు. అరగంటలో కొన్ని వందల కోతులు వచ్చిపడి షాపును ధ్వంసం చేసివేశాయి. కోతి శవాన్ని తీసికొని వెళ్ళి రైల్వేలైను పక్కన పూడ్చిపెట్టాయి!" అంటూ వంత పాడాడు ఆఫీసు క్లార్కు.

ముఖాలు వేలాడేసుకొని తిరిగి వెళ్ళారు జనం!

కోతి ఆ వీధినుంచి బయల్దేరి చుట్టుప్రక్కల పేటలకు వెళ్ళి అందిన వాళ్ళను కరుస్తూ భీభత్సం సృష్టించసాగింది! ఏ రోజు ఏ మూలకు వస్తుందో తెలియక ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బ్రతుకసాగారు పట్టణంలోని జనం.

"సాధు సమాజ్" మెంబర్లు అర్జంటుగా సమావేశమై అపర ఆంజనేయావతారమైన కోతిని ఇన్నాళ్ళూ హింసించి బాధపెట్టి, ఇప్పుడు కాల్చి చంపటానికి ఆర్డరు ఇవ్వబోతున్నారని పవిత్ర భారత దేశంలో ఇలా జరుగటానికి వీలులేదంటూ ఒక అర్జీ పత్రం తీసికొనివెళ్ళి సబ్ కలెక్టరుగారి కిచ్చారు. దాని కాపీలు ముఖ్యమంత్రికీ, ప్రధాన మంత్రికీ, గవర్నరుకూ, ప్రెసిడెంటుకూ పంపారు.

కోతి చేతిలో చిక్కి గాయాలైనవారి సంఖ్య వందలలోకి పెరిగింది.

కోతిని తక్షణమే కాల్చి చంపాలని వందలాదిమంది సంతకాలతో అర్జీ తయారు చేసి సబ్ కలెక్టరుగారికి యిచ్చారు.

సరిగా అదే రోజు స్నానాల గదిలో షవర్‌బాత్ చేస్తున్న కలెక్టరుగారి భార్యామణి అకస్మాత్తుగా పొలికేకలు పెట్టింది. అందరూ వచ్చిన తర్వాతకూడా తలుపు తీయలేదామె! అరగంట తర్వాత తలుపులు బద్దలుకొట్టి అచేతనంగా పడివున్న ఆమెను తీసికొని మంచంమీద వుంచారు. బాత్‌రూం వెంటిలేటరు అద్దం విరిగి వుంది! బయట నుంచి తల లోపలకు దూర్చి చూస్తున్నది కోతి!

సబ్ కలెక్టరుగారి భార్యను ఆ రోజే పుట్టింటికి తీసికొనివెళ్ళారు! తర్వాత ఎన్నో రోజులకుగాని ఆమె కుదుటపడలేదు.

గానుగెద్దును ముల్లుగర్రతో పొడిచినట్లు సబ్ కలెక్టరు గారిలో చలనం వచ్చింది.

ఆంజనేయ భక్తులు.

డి. ఫై. యస్. పి. కమీషనరూ.. ఛైర్మన్. టవున్‌లోని పెద్దలనూ మీటింగ్‌కు ఆహ్వానించాడు!

సమస్యను కూలంకషంగా చర్చించాక కోతిని చంపకూడదని నిర్ణయానికొచ్చారు. చంపితే మనుషులూ, కోతులూ కలిసి పట్టణాన్ని ఒక కొలిక్కి తెస్తారని భయపడ్డారు.

కలెక్టరుగారి గుమాస్తాకు ఒక బ్రెయిన్ వేవ్ వచ్చింది. అది మగకోతిగనుక పూసల వాళ్ళను పిలిచి ఆడకోతిని ఎరగాచూపి దాని వెంట వెళ్ళిపోయేట్లు చేయవచ్చు—అదీ ఆలోచన! అందరకూ నచ్చిందతని ఆలోచన.

పూసలవాళ్ళు కోతుల దండుతోవచ్చారు. అంత పెద్దప్లానూ ఫెయిలై పోయింది! ఆడకోతిని చూచి చలించలా మర్కట రాజం!

కోతికిష్టమైన ద్రాక్ష పండ్లు, లడ్లు, బూరెలూ, అరటికాయలు మత్తుమందు నింపి అక్కడక్కడా 'ఎరలు'గా ఉంచారు. కోతి తిరుగుతున్నంతమేరా వలలు పన్ని, బోనులు వుంచీ పొంచి చూడసాగారు! కాని ఏదీ పనిచేయలేదు.

పూసలవాళ్ళ తెలివిని మించిన తెలివితో అన్నీ తప్పించుకోసాగింది కోతి!

టవునులో అలజడి ఎక్కువయింది. ఏ బజారుకా బజారులో డబ్బాలు, కర్రలు చేత పుచ్చుకొని కోతి కనబడగానే పెద్దగా శబ్దాలుచేస్తూ అదిలించసాగారు గుంపుగా జనం.

ఉన్నచోట వుండకుండా కోతి వీధివీధికీ తిరుగసాగింది.

జనం చేసే అలజడికి ఆహారం తీసుకోవటానికిగాని, నీళ్ళు తాగటానికిగాని వీలు లేకుండా వున్నది దానికి! చెట్లమీద కాయా కసరూ తిని కాలక్షేపం చేయసాగింది!

* * *

'మాదాకవళం' బిచ్చగాడు ఆవూరి కెప్పుడు వచ్చాడోగాని పాతిక ముప్పై సంవత్సరాలుగా అందరూ అతని గొంతులోంచి వచ్చే "మాదాకవళం అమ్మా" అనే మాటలు వింటాని కలవాటుపడ్డారు.

ఇప్పుడతను వయసుదాటిపోవడంతో చేతిలో కర్ర ఒకటి ఆసరాగా వుంచుకొంటున్నాడు.

నాలుగిళ్ళదగ్గర అడుక్కు తెచ్చుకుని వీధిపంపు దగ్గర కూర్చుని అన్నం తింటాడు.

నాలుగు రోజులుగా అన్నం మూట విప్పగానే కుక్కేదో వచ్చి కలబడి అన్నం కాస్తా లాగేసుకుపోతోంది. మసక చూపుకు కుక్క వచ్చిన వైనం తెలియడంలేదతనికి! ఇన్నాళ్ళూ నోటిదగ్గర ముద్దను దక్కకుండా చేస్తున్న కుక్క పని పట్టాలని పట్టుదలగా వున్నాడా రోజు!

ఎడం చేత్తో అన్నం మూట విప్పుతూ కుడిచేతిలో కర్ర అనువుగావుంచుకొన్నాడు. మూట కదిలిన అలికిడి రాగానే ఆ దిశగా సత్తువకొద్దీ కర్రని విసిరాడు!

అన్ని వేల మందిని బాధించిన కోతి ప్రాణాలు అరనిముషంలో ఎగిరిపోయాయి!

కోతి శవాన్ని పెద్ద వూరేగింపుగా తీసుకొని వెళ్ళి సమాధి చేశారు పురప్రజలూ, అధికారులూ. త్వరలోనే అక్కడొక గుడి వెలిసింది. వూరికి అపకారం జరగకుండా అన్న సంతర్పణ జరిగింది.

ఇప్పుడు మాదాకవళం అమ్మా! అనే బిచ్చగాడి కేకలు వినపడటం లేదు!

ఎవరూ ముద్ద వేయకపోయేసరికి వాడు వేరే వూరెళ్ళిపోయాడు!

అడుక్కునేవాడికి ఏ వూరయితేనేం?

(ఆంధ్రజ్యోతి సౌజన్యంతో)

## సందేశం

అమ్మను మరవకు....
నాన్నమీద అలగకు—
అమ్మనాన్నలు నిన్ను ఎత్తిపెంచారు..
అవ్వో ఈనాటి నీ గొప్పకు
ఆనాడు వారు పునాదులు వేశారు—

ఆదరించారు నిన్ను....
అందరికన్న నీవు
మిన్నగా వుండాలని....
అన్ని కష్టాలు వారు పడ్డారు....

పాఠాలు చదవలేదని
పసితనంలో నిన్ను కొట్టారు....
పసిడి నీ మేనుమీది దెబ్బ
ప్రతిసారీ పడింది వారి గుండెమీద.
కాని నీ
ప్రతిభకోసం కఠినంగా
ప్రవర్తించారు వారు....

భయపడిన ఆనాడు
భరత వీరుడవు నీవు....అలా
బెదరిపోకంచు నిన్ను
బళ్ళోకి పంపారు—

ముద్ద నీకు పెట్టి....లేనినాడు
ముడుచుకు పడుకున్నారు వారు....
ముందడుగు వేసి
మున్ముందు నీవు ప్రగతిని
సాధించాలని....

ఈనాడు నీవు
యింత వాడయ్యావు....
ఇక వారి అండ విడిచి
ఈ ప్రపంచాన్ని చూడబోయేవు....
గాని

అమ్మను మరువకు....
నాన్నమీద అలగకు....
అచంచలమైన వారి ప్రేమే
అండ నీకు....
అదే నీ శ్రీరామ రక్ష.

—డాక్టర్ జయా నాగరాజు

## నవ్వులు - పువ్వులు :

రజని: నిద్రలేవగానే అద్దంలో మొహం చూసుకోవడం నాకు అలవాటు!

విశాలి: అందుకేనన్న మాట, నువ్వు రోజూ ఆఫీసుకూడా అద్దం పట్టుకొచ్చేది.

—లొక్కం రమణారావు, ఖర్గపూర్

"ఏమండీ మీ భార్యను మీరు తక్కువగా ప్రేమించెదెప్పుడు!" అడిగాడు మిత్రుడు.

"ఫిబ్రవరిలో."

"అదేమిటి?"

"అవును ఆ నెలలో 28 రోజులేకదా" అన్నాడు తాపీగా.

—ఉత్పల వరదరాజా, పొన్నూరు

EVERY DAY IS A SALE DAY

EVERY DAY IS A SALE DAY

EVERY DAY IS A SALE DAY

BEST BUY IN TOWN

J.P. GENERAL GROCERS

86-15 ROOSEVELT AVE.
JACKSON HEIGHTS, N.Y. 11372
(212) 639-6300

*We carry a full range of Indian/Pakistani Groceries and spices. Patak's Pickles. Long Grain Rice. Toordal and many more items.*
*Mail Order accepted.*
*Rent Video Cassettes Dollar a day.*
*Fresh vegetables, records and audio cassettes are available.*

Ampers Parking Available.
Open 7 Days 10.00 a.m. to 7.30 p.m.

01845 1284

EVERY DAY IS A SALE DAY

0184S 1284

నమో త్యాగరాజ! - రచన: శ్రీ ఈశ్వర వేణుగోపాల్
కెండెల్ పార్క్, న్యూజెర్సీ

రాగం: పలధి, తాళం: ఆది

ప॥ నమో నమో శ్రీ త్యాగరాజ గురురాజ
నమో నమో సంగీత సామ్రాజ్య సార్వభౌమా ॥నమో॥

అ.ప॥ స్వరములతో శ్రీ, దేవదేవుని శాసించినావు
గానామృతమును జగమున నింపావు ॥నమో॥

చ.1. చీమలోపల బ్రహ్మాండమందున శివకేశవ చిన్మూర్తి లోపల
పరబ్రహ్మమును కనుల గాంచితివి ॥

చ.2. చిక్కక దొరకక పలుచిక్కుల బెట్టెడి బ్రహ్మము
చిటిక లోన స్వాధీనమాయెను, అందని ఫలమే చేరువాయెను॥

చ.3. ఎంతని పొగడుదు, ఏమని వ్రాయుదు ఆహా నీ భక్తెంతటి ఘనమో
రామనామ తారకమే జన్మసార్థకమ్మని నిత్య సాధనము చేసెదనయ్యా
నిన్నే మదిలో తలచెదనయ్యా! సత్య సాధనము చేసెదనయ్యా!
తవదాసోహం తవదాసోహం వేణుగోప బాలుని బ్రోవుమా!

(పై కీర్తన శ్రీ వేణుగోపాల్ గారు న్యూజెర్సీలో మార్చి 17 న జరిగిన త్రిమూర్తి దినోత్సవము నాడు గానం చేశారు ——— సం॥)

---

## డైటింగ్ చేసినా లావు తగ్గటంలేదా?

రచన: డాక్టర్ బి.జి.వి. నరసింహారావు

పెళ్ళికానంతవరకు చలాకీగా ఎంతో చురుగ్గా అందంగా కనిపించిన ఆశాజ్యోతి సలభయ్యావపడిలోపడేసరికి పోల్చుకోలేనంతగా లావెక్కటమేకాక. హాస్యాయుతంగా తయారయింది. వారసత్వాన్ని జ్ఞాపకముంచుకొని పూర్తిగా క్రొవ్వు తినటం మానాను కదా. ఎందుకు లావెక్కానబ్బా అంటూ ఆశ్చర్యంతో పాటు ఎంతో విచారించింది. నలుగురితో కలిసి మెలసి తిరగటానికి కూడా సిగ్గు పడుతూ. మానసికంగా ఎంతో వ్యథకు లోనయింది.

తినటానికే బ్రతికి వుండటంకన్న బ్రతకటానికే తినాలన్న ఆంగ్ల నానుడి అక్షర సత్యం. లావుగావుండడమంటే శరీరం లోపల వుండవలసిన క్రొవ్వుకన్న విపరీతంగా క్రొవ్వు పేరుకుపోవటమే. ఆనాడు స్థూలకాయులు అకస్మాత్తుగా చనిపోతారన్న హిపోక్రటిస్ వాక్కు ఈనాడు నిజమని నిరూపించబడింది ఎందుకు లావెక్కుతారు?

వంశపారంపర్యం. మానసిక సంబంధమైన వొత్తిడులు. కొన్ని వృత్తులరీత్యా లావెక్కవచ్చని సర్వేల వలన తేలింది. వీటన్నిటికన్నా ప్రత్యక్షంగా కనిపించేది శరీరానికి సరైన వ్యాయామం లేక అవసరానికి మించి అధికంగా తినటం. ఎప్పుడు పడితే అప్పుడు కనిపించిందల్లా నోట్లో వేసుకోవటం ప్రధాన కారణాలుగా భావించవచ్చు. దీనివలన ఆహారంలో వుండవలసిన కెలోరీలకన్న అధికం కావటం ప్రధాన కారణం. అధికంగా తిన్న ఆహారమంతా క్రొవ్వుగా శరీరభాగాలలో నిక్షిప్తమై లావెక్కుతారు. పురుషులలో ఉదరభాగంలోను. తొడలలోను క్రొవ్వు చేరితే. స్త్రీలలో పిరుదులయందు. వక్షోజాలలోను నిక్షిప్తమై ఆకృతిలో ఎంతో మార్పువచ్చి వికృతంగా. హాస్యాయుతంగా కనిపిస్తారు. మీరు రోజు తినే ప్రతి 100 అవసరపు కెలోరీలు సంవత్సరానికి 10 పౌనులై కూర్చుంటుందని మర్చిపోకండి.

నష్టాలు :

స్థూలకాయం వలన హృదయంపై అధిక భారం పడటం వలన హృదయ సామర్థ్యం తగ్గుతుంది. అధిక రక్తపోటు. హృద్రోగం. ఊపిరితిత్తుల పనితీరు చాలా తగ్గటం. పిత్తాశయ సంబంధమైన వ్యాధులు. మధుమేహం. ఎథిరోస్క్లిరోసిస్‌కి గురికావటం చివరకు మరణం కల్గుతుంది. విస్కాన్సిన్ విశ్వవిద్యాలయ వైద్య బృందంవారి పరిశీలనను బట్టి మనిషి బరువులో 12 శాతం క్రొవ్వున్న వ్యక్తి పనితనంతో 50 శాతం క్రొవ్వున్న మనిషి పనితీరుని పోలిస్తే సగం మాత్రమే ఉందని తేలింది.

స్థూలత తగ్గడానికి ఏం చెయ్యాలి?

డయిటింగ్ వలన స్థూలతను నిర్మూలించవచ్చని అందరి భావన. ఆహారం విషయంలో జాగ్రత్తపడటం మొదటి చిట్కా. అలాగని పూర్తిగా తిండి మానేసినా. అస్తమానూ ఉపవాసాలు చేసినా నీరసం ఎక్కువై ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటుంది. బరువు మరీ తగ్గిపోతే వ్యాధి నిరోధక శక్తి బాగా తగ్గడం. వ్యాధి నుంచి తొందరగా కోలుకోలేకపోవడం. చీటికి మాటికి జలుబు రావటం జరుగుతుంది. చాలామంది అనుకొంటారు డయటింగ్ చేస్తూ క్రొవ్వు పదార్థాలను పూర్తిగా మానివేసినా లావు తగ్గటం లేదేమని. క్రొవ్వు తినడం మానేసినప్పటికి అవసరానికి మించి పిండిపదార్థాలను తింటే అవి శరీరంలో ప్రక్రియల ద్వారా క్రొవ్వుగా మారి నిలువ ఉంటాయి.

కూల్ డ్రింక్స్. చాకెట్లు. తీపిపదార్థాలు దుంప సంబంధమైనవి చాలా వరకు వర్జించాలి మాంస కృత్తులున్న ఆహారాన్ని అధికంగా తీసుకొంటూ క్రమేపీ బరువును తగ్గించుకోవాలిగాని ఒకేసారి తగ్గించుకోరాదు అప్పుడప్పుడు బరువును చూస్తూ జాగ్రత్త పడాలి. చాలామంది అతి జాగ్రత్తగా డైటింగ్ చేస్తున్నప్పటికి బరువు తగ్గటంలేదే అని విచారాన్ని వ్యక్త పరుస్తారు. దీనికి ముఖ్య కారణం వారి చిరుతిళ్ళే.

పలుచటి మజ్జిగ. మీగడ తీసిన పాలు. పండ్లు. టొమోటాలు. గుమ్మడి. కాకర. వంకాయ. దోసకాయలు. అధికంగా ఆకుకూరలు. నిమ్మ. ముల్లంగి. కేరట్‌లు ఎంతో మంచివి స్థూలతను తగ్గించటానికి.

ఊరికే కూర్చుంటే ఆకలెక్కువే అందుకని ఇంట్లో ఏవో పనులు చెయ్యటం. క్రమం తప్పక ఆసనాలు వేస్తూ. ఇంట్లోనే స్టాండ్ వేసి సైకిలు తొక్కటం. చిన్న చిన్న హాబీలను అలవరచుకుంటే కొంత వరకు మన శరీరం మన అదుపులో వుంటుంది.


GREETINGS
FOR
THE TELUGU FINE ARTS SOCIETY
from

G O M A C H A N D R A

TRAVEL AGENT

Please contact me for all your domestic and international travel needs for excellent, courteous and efficient services at BARGAIN PRICES.

Telephone:

(212) 725-2496 11 A.M. - 5 P.M.

(212) 478-9208 7 A.M. - 9 A.M.

0134S1284



SAVE TAXES
CONSULT
DAMA VENKAIAH
FOR

- Tax Planning
- Accounting Services
- Tax Preparation
- Audit Representation
- IRA/KEOGH Plans
- Personal Financial Planning
- Deferred Annuities
- Tax Advantaged Investments
- Income Splitting Devices
- Estate Tax Planning

FINANCIAL SERVICES
(212) 359-7384
(212) 762-7173

01848 1284

## KNOW THY STATE - 1. ANANTAPUR DISTRICT

Area: 19,125 sq.km. - Pop: 2,618,329 - Location: 13°14'-15°14' Longitude & 76°47'-78°26' Latitude. Rivers: Penna and tributaries - Temp. Max: 74°C, Min: 4°C. Rainfall: 546 mm - 27.08 Literacy; Jr. colleges: 17. Degree Colleges: Boys: 12, Girls: 1. One Engg. College; 11 Towns ; Anantapur Pop: 119,536; Guntakal:84,248;Hindupur:55,900;Kadiri: 52,752; Tadpatri: 53,934;Dharmavaram: 50,955; Gutti: 29,269; Uravakonda: 21,635; Penukonda: 12,304; Kalyanadurg: 17,050; Rayadurg: 32,745.

Power: 196,610 kw. Hospitals: 16, 22 Dispensaries, 22 Primary Health Centers, 66 Indian Medicine Hospitals and Doctors; Unani 4 dispensaries & Drs. Homeopathy: 5 Dispensaries and Doctors.
847 Small Scale Industries, 8 Medium & Large Industry Centers; Capital: Rs. 160,000,000 or $16,000,000 (approx.) 33,000 Employees.
Food Production: 245,000 metric tons. Famine infested district; Dharmavaram is famous for silk sarees. Diamonds at Vajrakarur. Under a Tungabhadra river project it is expected to increase industries and Peanut production.

Lepakshi paintings of Vijayanagara empire are highlights of the district.

(Under "KNOW THY STATE" we would be giving information about several districts of Andhra Pradesh. We hope that it will be useful to you and your children. Your suggestions are welcome.)
Next month: ADILABAD DISTRICT.
Source: Andhra Pradesh Varshika Darshini1982-83.


---

ఎవరో పిలిస్తే, సగం కాలుస్తున్న సిగరెట్, యాష్‌ట్రే మీద పెట్టి బయటకెళ్లాడు సుబ్బారావు. లోపలికొచ్చేసరికి కుమారరత్నం గుప్పు గుప్పున వొదులుతున్నాడు. సిగరెట్టు పొగ.

'అదేం పనిరా?' అని దండించాడు సుబ్బారావు.

'నీవేకదా, నాన్నా, ఏ పని సగంలో వొదిలిపెట్టకూడదని చెప్పావ్?'

— [illegible]




For your dining pleasure
Visit
INDIA RESTAURANT
VEENA
(212) 672-0100
VEGETARIAN & NON-VEGETARIAN CUISINE
VEENA THALI ...ONLY $4.95
75-14 BROADWAY, ELMHURST
QUEENS, NEW YORK 11373
closed on mondays
(212) 672-0100
02845 0185

TAJ MAHAL
BOUTIQUE & SUPERMARKET
4811 Stelton Road
South Plainfield, New Jersey 07080
201-753-0620
Opposite Japan Saree Palace, Piscataway, New Jersey

ONE STOP SHOPPING CENTER

Quality Groceries, Telugu Audio Cassettes, More than 90 Telugu Video Movies, Largest Selection of quality sarees at very Competitive Prices.

HOURS: Tuesday to Saturday 12:00 to 8:30 P.M.
Sunday 12:00 to 7:00 P.M.
CLOSED MONDAYS
0384S 0884

YOUTH FORUM Answers to questions on page no. 3

1. There are many reasons why most fruits are plucked from their plants or trees while green - but mainly :1. They don't become too ripe while(a) under storage, or (b) in transit/shipment 2. Many fruits do not ripen properly when left on their plants or trees - they do not have good flavor either, contrary to common concept 3. More than 50% of the tree-ripened fruits are either eaten away by birds or bats or rodents - a huge waste 4. The skin may break during the process of ripening and insects or germs may get in. 5. When allowed to ripen artificially by using some fumes (eg: ethyl chloride fumes on unripe tomatoes), the fruits are allowed to ripen almost at the same time and to the same extent.
2. The Romans are the first ones to our knowledge, who used 'bits' of meat with or without bread, now and then, called them 'offula'. During the time of John Montegu, the fourth Earl of Sandwich (1718-1792), who was highly addicted to gambling, used to order his cook "bring a piece of meat between 2 slices of bread" - so that he can eat as well as not get disturbed from play. This is where the traditional food and name started.
3. Although some 12 metals are heavier than lead, the common ones are Gold, Platinum, Tungstun, and Uranium.
4. If you exclude man (by definition, man is not an animal, although man is called 'laughing animal'), experimentally it is very difficult to make any laboratory animal 'overeat'! Man is the one known to eat when hungry and also when NOT hungry ! Anyway, amongst animals, cows and horses can overeat and become sick.
5. Rodents (rat family) are bestowed with very strong teeth and jaws. However they are used mostly to dig holes (borrows) and even make holes in mud or even brick walls. They are not strong enough to cut thro' metal plates or wires. However, Capybara, the largest member of the group, weighing approx. 150 lbs and about 4 feet long, has very powerful jaws -they can shear even metal wires, gates etc.
6. Catgut is made from sheep intestines.
7. Football is made from Cowhide.
8. The Sun is not stationary, contrary to common concepts. Sun moves in relation with Milky Way in the Space. In fact, nothing is Stationary in the Space - all the stars and galaxies move, each one having some close relationship with something else !
9. Contrary to common concepts again, and especially having come from India, we may think that there will be no ice formation in open air at or near the Equator. The snows on Mt Kenya (Africa), just south of Equator, and Mt Chimborazo (Equador) almost on the Equator, keep a 'snow cap' all thro' the year, and so it is not impossible to 'freeze to death' there !
10. 1632-1652. The construction was started soon after the death of Mumtaz, wife of Shah Jahan and is considered as the costliest tomb in the world (apart from being the most beautiful). 20,000 people worked for 20 years to construct this monument for endless love (Taj Mahal means Choosen One Of The Palace). Emperor Shah Jahan's dreams of creating another Taj Mahal, this one in black marble, and opposite to the white marbled Taj acroos the Jumuna River, ended when he was put to jail by his son.
11. Louis the Seventeenth and Napoleon the Second.
12. It means that a rain is coming. Ice crystals form at higher altitude clouds that preceed a rain front. The ice crystals reflect light from the moon and give the appearance of a ring.
13. No ! In fact with one stroke in the 'correct' spot, the diamond can be cut as many pieces as wanted ! Jade, not diamond is very very difficult to cut due to its interlacing fibres. Of course, diamond is the hardest substance on earth ! Jade can be made into various shapes because of its fibres.
14. In proportion to body weight, mice loose more heat than humans; and so they have to eat a lot more comparatively.
15. Greenland. Australia, Africa are also islands in a way, but they are considered as continents, in view of their size.
16. On 10.4.57, USSR sent the Sputnik and started the Space age. [CONTD. on P.9]

BHAGAVATULA CHARITABLE TRUST (BCT) is an organization involved in integrated rural development of 50 villages in Yellamanchili block of Visakhapatnam Dt. touching 60,000 population. It has arranged for loans totalling Rs25,00,000 to the villagers, imparted non-formal training to women in various skills, trained rural youth for self-employment, aided flood-stricken villagers, running community health programme, organising 15 balawadis and thrift societies, operating 4½"&6" rigs for tapping ground water, helping in cultural rennaisance through organizing cultural competitions and renovating temples. Its founder Dr. B.V. PARAMESWARA RAO (Educated in U.S.) would like to meet the local communities and make them aware of the aims of BCT and invite them to participate in rural development in India. YOU ARE INVITED FOR A MEETING ON JULY 8, 1984 at 8.P.M. AT THE RESIDENCE OF MR. MURTHY P. BHAVARAJU, 1061 VAIL RD. PARSIPPANY, NJ. (201) 334-4586. For further information: Mr. Ghandikota V. Subba Rao (516) 747-8929, Mr. Madan Y. Mohan (212)367-8998, Dr. Raja Rao Bandaru (201) 251-3945. TFAS endorses and encourages you to attend the meeting and help your mite for this worthy cause.

DO YOU KNOW ?

Do you know the most favourite food of kids in USA ?

In a recent 8 million dollar study by US Food Dept, several thousands of kids, 2-12 years of age, indicated that Icecream was tneir most favourite food (Not hamburgers !) Second choice was donuts, third was Chocolate Chip Cookies, fourth French Fries; Hamburgers were 7th, and 200th and last was egg plant !

Anwers to questions on page no (continued from page no. 8 )

17. Can you guess ? It is not 28 days, but it is 14 earth days.
18. The weight of any person depends on the gravitational force of the planet. Since Moon's gravitational pull is about 1/6th of that of the Earth, our weight on Moon will be 1/6th of that on the Earth.
19. 'Escape velocity' means the minimum velocity required to counter the gravitational force. For Moon, it is 1.5 miles per sec. or 5,400 miles per hour.
20. Most reference books do not mention any particular person, but declare it as being discovered by "International Team of Scientists" in USA, in 1945. The first Atom Bomb was dropped, soon after underground testing, on Aug 6th 1945 on Hiroshima, and the second one on Aug 9th, 1945 on Nagasaki, the industrial capitel of Japan, which made them surrender soon after.


# DOCTORS & DENTISTS

ALWAYS WANTED TO OWN A COMPUTER TO MANAGE YOUR PRACTICE!

OUR MEDIPAX IS THE ANSWER, AT AN AFFORDABLE PRICE TO DO

* PATIENT BILLING, INSURANCE CLAIMS & CROSS-BILLING
* DAILY, MONTHLY & YEAR-TO-DATE FINANCIAL REPORTS
* STATISTICAL REPORTS BY PROCEDURES & DIAGNOSTICS
* AGING OF PATIENT BALANCES & A LOT LOT LOT MORE!!!

AT THE TOUCH OF A FINGER AND IS AS EASY AS "ABC" TO USE.

OR CUSTOMIZE MEDIPAX TO SUIT YOUR PRACTICE & SPECIALITY

WE GUARANTEE ON SITE SERVICE FOR OUR SOFTWARE.

MEDIPAX SOFTWARE RUNS ON THE POPULAR IBM MICRO COMPUTERS

FOR A FREE DEMONSTRATION AT YOUR PREMISES

CALL

201-287-3163 201-561-5491 201-787-6318

## MICROPAX INC.,

101 RODAK CIRCLE, EDISON, NJ 08817

03845 0285

# అంతరిక్షంలో జన్మించబోతున్న శిశువు

రానున్న అయిదేళ్ళలో అంతరిక్షంలో ఒక పాపాయి పుట్టుకను సాధించేందుకు రష్యన్ శాస్త్రజ్ఞులు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. భూమ్యాకర్షణ సిద్ధాంతం వర్తించని భారరహిత స్థితిలో (తగినంత వైద్య సహాయంతో) ప్రసవం జరిగి బయల్పడే ఆ పాప మానసిక శారీరక స్థితిగతులపై పరిశోధనలు జరపడం ఈ కార్యక్రమ లక్ష్యం అన్నమాట; అత్యంత సాహసవంతమైన ఈ ప్రయోగ ఫలితంగా ఎటువంటి అద్భుత శక్తియుక్తులు గల మానవ ప్రాణి ఉద్భవించగలదు అన్న అంశం మీద యిప్పటికే ప్రపంచ వ్యాప్తంగా వాదోపవాదాలు సాగుతున్నాయి.

అమెరికాకు చెందిన 'నాసా' సంస్థ యిటీవల యీ విషయాన్ని అనుసరించి రాగల పరిణామాలను గురించి హెచ్చరించింది.

"మామూలుగా మాతృ గర్భంలో పాపాయి పెరుగుదలపై భూమ్యాకర్షణ ప్రభావం ఏ రకంగా వుంటుందో మనకు తెలియదు. ఈ సరికొత్త ప్రయోగం వల్ల ఏ వింత శిశువు (ఇద్దరినిమించిన సంఖ్యలో కవలలు సహితం) అయినా జన్మించగల అవకాశాలు వున్నాయనేది సుస్పష్టం. 'భూమికి చెందని ప్రాణి'గా ఆ శిశువుని గుర్తించవలసి వుంటుంది" అంటూ, లైంగిక వైద్యనిపుణులు డాక్టర్ డిక్ రిచర్డ్స్ - "మనిషిని విచక్షణాజ్ఞానం కల పరిపూర్ణ వ్యక్తిగా తీర్చిదిద్దడంలో సాధారణ భౌతిక, భౌగోళిక స్థితిగతులు, సాంఘిక వాతావరణం ప్రముఖ పాత్ర వహిస్తాయి. భార రహిత స్థితిలో జన్మిస్తున్న ఆ ప్రాణి, యీ రెండు అంశాలూ లోపించిన వాతావరణంలో, ప్రయోగాలకు అనువైన జంతువుగా నిర్బంధంలోనే పెరుగుతుంది. అయితే అలా పెరిగాక అత్యున్నతమైన మేధా సంపత్తితో వుత్తమ వ్యక్తిగానూ ఆ పాప రూపొందవచ్చు" అన్నారు.

ఈనాడు యించుమించు ఆరు నెలల పాటు నిరవధికంగా అంతరిక్షంలో గడపడం కూడా రష్యన్ వ్యోమగాములకు సాధారణ విషయమయింది. అయినప్పుడు, శాస్త్రవేత్తలు యీ ప్రయోగంలో గర్భధారణ కూడా గగన తలంలోనే జరిగేలా చూస్తారా లేక గర్భవతిగా వున్న అంతరిక్ష యాత్రికురాల్ని కక్ష్యలోకి ప్రవేశ పెడతారా అన్న విషయంపై స్పష్టమైన సమాచారం తెలియలేదు. గర్భధారణ కూడా అంతరిక్షంలోనే జరిగే పక్షంలో మరిన్ని సమస్యలు వుత్పన్నమవుతాయని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ముఖ్యంగా ఆ వ్యోమగాముల జంట లైంగిక కలాపాలను వైజ్ఞానిక వేత్తలు దూరదర్శిని ద్వారా తిలకిస్తూండడం అనేక వ్యక్తిగత సమస్యలకు కారణమవుతుంది తమను మరొకరు (అనేకమంది) గమనిస్తున్నారన్న భావన వారిలోని సెక్స్ సామర్థ్యాన్ని తగ్గించవచ్చు: శీఘ్రస్ఖలనాన్ని కల్గించవచ్చు: ఇటువంటి ఆటంకాలు అనేకం ఎదురౌతాయి వీటన్నిటి ఫలితంగా అసలు గర్భధారణే జరగకపోవచ్చు - అన్నది వీరి వాదన.

అంతరిక్షంలో 'తేలియాడే ఆపరేటింగ్ థియేటర్'లో, ఎటువంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనడంలో ప్రత్యేక శిక్ష పొందిన వైద్యనిపుణుల బృందం పర్యవేక్షణలో ఆ శిశువు జన్మిస్తుంది. భూమ్యాకర్షణ వర్తించని వాతావరణ స్థితిలో పసిపాపల జననం గురించి రష్యన్ శాస్త్రవేత్తలు యిప్పటికే ఉధృతంగా పరిశోధనలు, ప్రయోగాలు సాగిస్తున్నారు. ప్రముఖ వైజ్ఞానికవేత్త డాక్టర్ ఇగార్ చార్కొవ్‌స్కీ నీటి అడుగున పుట్టిన పాపలు మరింత ఆరోగ్యంగా వుంటారని రుజువు చేశారు. తల్లితోపాటు పెద్ద నీళ్ళ ట్యాంకులో వుంచినప్పుడు, శిశువు ఇరవై నిమిషాల వరకు బొడ్డుత్రాడు ద్వారా గాలి పీల్చుకోగలుగుతుందని అతని సిద్ధాంతం నిరూపించింది. డాక్టర్ చార్కొవ్‌స్కీ ప్రయోగం 'అంతరిక్షంలో శిశుజననం' పథకానికి సన్నిహితంగా వున్నదని అమెరికన్ విజ్ఞాన ప్రపంచం భావిస్తున్నది. "అంతరిక్షంలో మాదిరిగా, భూమ్యాకర్షణ లేని కృత్రిమ స్థితిలో శిశుజననాన్ని ఏర్పరచేందుకు వారు ప్రయత్నిస్తున్నారనేది స్పష్టం." అని ఒక అమెరికన్ శాస్త్రవేత్త వ్యాఖ్యానించారు. మరో 'నాసా' ప్రణాళికల సలహాదారు డాక్టర్ జెస్కో వాన్ పుట్కామెర్ "1990 నాటికి అమెరికా నిర్మాంతరాళంలో ఒక చిన్న 'కాలనీ' నే నెలకొల్పుతుంది. కాని అంతరిక్షంలో పసిపాప పుట్టుకను రష్యన్లు మొదట సాధిస్తారు. ఆ రకమైన విజయంలో వారిదిపై చేయి అవుతుంది" అని అభిప్రాయ పడ్డారు.

—నిర్మల

"మనం కూడా శ్రీరామచంద్రు నంతటి వారి మవ్వాలంటే ఏం చెయ్యాలి?" అడిగాడు మాస్టారు.

"ముందుగా ఓ కోతితో స్నేహం చెయ్యడం నేర్చుకోవాలి!" చెప్పాడు తిమ్మారావ్.

—సపారె దేవరాజ్, ఆదోని

## జాలి పాట

ఏడువకు ఏడువకు వెర్రినాగన్న
ఏడిస్తె నీ కళ్ళ నీలాలు కారు
చురుకు కెంపులు కావు
చంద్ర నిప్పులు కావు
ఏడిస్తె నీ కళ్ళ నీలాలె కారు.

కనుమూసి కలలందు తేలిపోబోకు
నీ యేడుపే విశ్వగానమనుకోకు
ధీరులందర చూచి దోమలనబోకు
దోమలవియెల్ల యేన్గులై తరుము।
పిడుగు చిన్నది కాదె భేదించుకొండ
చిన్న మిర్యమునందు చెడునె కారంబు
జోకు విసిరిన మరి బాకులా తగులు
ఘన కపాలమునందు బాంబులా ప్రేలు
ఏడువకు ఏడువకు వెర్రి నాగన్న।

భ్రష్ట హాస్యమనుచు భావింపకన్న
నిజమెపుడు దహియించు నిప్పువలె గనుక
కనుదెరిచి పరికించు వాస్తవమ్ములజాడ
మేలుకో మాయన్న పాడుకో కవనాలు।
నోటి తీటకులేదు కవమను పేరు
యేన్గులే దోమలై విలపించు తుదకు
యేడ్పు కొండలమీద వేంకట రమణ।
యేడువకు యేడువకు వెర్రి నాగన్న
యేడిస్తె నీ కళ్ళ నీలాలె కారు
పాలైన కారవే బంగారు కండ్ల।

—విరసవ కవులు


• 3 LOCATIONS • CALL FOR HOURS

AMERICA INDIA TRADERS INC.
INDIAN GROCERIES

AIT

ISELIN HOURS
MON.-FRI. . 3:30-8
SATURDAY . . 11-5
SUNDAY . . . . 11-5

WE CARRY SHAMIANA SWEETS FOR PARTIES!

Sign Of AIT Quality Products

NEWARK
799 SANFORD AVE.
NEWARK, N.J. 07106
(201) 374-7878

NEW YORK
139 DIVISION ST.
OFF CANAL STREET
NEW YORK, N.Y. 10002
(212) 349-6378

ISELIN
1355 OKATREE RD.
ISELIN, N.J. 08830
(201) 283-2142

038450285

## వార్తలు:

1. మే 27న సెల్‌వర్‌లోని పోర్చుగీస్ క్లబ్బులో చి. సౌ. రమాదేవి, చి. పేరి శ్రీహరి వివాహ వేడుకలు అద్భుతముగా జరిగాయి. హిందూమత సంప్రదాయముల ననుసరించి, ఘనంగా జరిగిన ఈ పెండ్లికి సుమారు 400 మంది ఆహ్వానితులు విచ్చేశారు. నూతన దంపతులకు ఆయురారోగ్యైశ్వర్యములు సిద్ధించాలని కోరుతూ పెళ్ళిపెద్దలు డా. దశిక రాధాకృష్ణమూర్తి, అన్నపూర్ణ; డా. పేరి కమలాకర్, లక్ష్మి గారలకు అభినందనలను అందజేస్తున్నాము.

2. Congratulations to Mr. Rajiv Upadhyayula for having won a scholarship of $3,000 at HUN School in Princeton, NJ. He will be joining 9th grade at the School.

3. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు శ్రీ ఎన్.టి. రామారావు గారు పిట్స్‌బరులోని TSA Conference (TANA ఆధ్వర్యంలో) జూన్ 8,9వ తేదీలలో ప్రారంభిస్తున్నారు. జూన్ 9 సాయంత్రము న్యూయార్కు హిందు దేవాలయము లోనూ, జూన్ 10 మధ్యాహ్నం 3 గంటలకు తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘము ఆధ్వర్యంలో న్యూయార్కు లోని Francis Lewis High School Auditorium 58-20, Utopia Parkway, Flushing, NEW YORK లోనూ ప్రసంగిస్తున్నారు. తెలుగు కళాసమితి మంత్రివర్యులకు శుభాకాంక్షలను తెలుపుతున్నది.

4. మద్రాసులో ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, రాజ్యలక్ష్మి Foundation వ్యవస్థాపకులు శ్రీ రమణయ్య రాజా గారు అమెరికా పర్యటిస్తున్నారు. వారికి తెలుగు కళాసమితి శుభాకాంక్షలను తెలుపుతున్నది. 1983లో రాజ్యలక్ష్మి బహుమతి గ్రహీతలు డా. Y. నాయుడమ్మ గారు. ప్రతి సంవత్సరము వలెనే, డా. కే.వి. రావుగారు ఈ బహుమాన గ్రహీతకు $1,500 బహూకరిస్తున్నారు. TANA తరఫున ఈ బహుమతి శ్రీ నాయుడమ్మగారికి ఇవ్వబోతున్నారు.

5. జూన్ 8,9 వ తేదీలలో ఉత్తర అమెరికా తెలుగు సంఘము, అమెరికా తెలుగు శాస్త్రజ్ఞులు కలిసి పిట్స్‌బర్గ్‌లో భారీ ప్రయత్నములతో ఒక కాన్ఫరెన్సు నిర్వహిస్తున్నారు. ఆ సభకు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రులు, పలువురు పారిశ్రామిక వేత్తలు విచ్చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రణాళికలకు రూపము నిస్తున్నారక్కడ. వివరములకు: (412) 963-7710; (412) 539-3269 లను పిలవండి.

(212) 565-6516

OPEN 7 DAYS

ALI APPLIANCES, INC.

T.V.'S • MAJOR APPLIANCES ETC.
(110-220 VOLTS)
RETAIL • WHOLESALE • EXPORT
MAIL ORDER

35-62 73RD ST.
JACKSON HEIGHTS, NY 11372

018451284

Happy New Year
Compliments of

Burra International, Inc.
Investment • Marketing • Consulting

7 West 18 Street
New York, NY. 10011

028450185

For Your Legal Needs in the Tri-State Area

RADHIKA S. NAGUBANDI
ATTORNEY AT LAW

49 Maple Avenue, New City, NY 10956

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- Admitted to practice law in NY, NJ, CT & MN
- Juris Doctor (cum laude), Hamline School of Law, MN
- Recipient of American Jurisprudence Awards
- Bachelor of Laws, Andhra University, India

APPOINTMENTS CAN BE MADE IN NEW YORK & NEW JERSEY

(914) 634-3696 — (914) 634-4004 (evenings)

018451284

విన్నపము: హైదరాబాదు వాస్తవ్యులు శ్రీ T.B. శేషాచార్యుల కుమారుడు ప్రశాంత్ (8 సం॥) లుకేమియా (Leukemia) తో బాధపడుతున్నాడు. TATA Memorial Hospital, BOMBAY లో ఈ జబ్బుకు కుదరలేదు. అదనపు చికిత్సకై రెండు నెలల నుండి న్యూయార్కు BELLVUE హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. HE IS CRITICAL. HE NEEDS TYPE A BLOOD. PLEASE DONATE. CALL (212) 255-4560; SIVANANDA YOGA CENTER SRI T.B. SESHA CHARYULU (ASST. ENGR. ELECTRICITY BOARD) Has already spent close to R40,000 before the doctor advised him to take the child to U.S for treatment with VM 26. శివానంద యోగా సెంటరు (Divine Life Society) స్వామి విష్ణు దేవానంద, Press club of India, New Delhi ప్రముఖులు న్యూయార్కులో వసతి సౌకర్యములు, Ticket సమకూర్చారు. ఇప్పుడు NY Sivananda Yoga center 243, W 24th st లో ఉంటున్నారు. హాస్పిటలు, ఇతర ఖర్చులు ఎక్కువవుతున్నాయి. మీ శక్త్యానుసారము విరాళములను ఇవ్వవలసిందిగా కోరుతున్నాము. చి. ప్రశాంత్ త్వరలోనే కోలుకుంటాడని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాము. విరాళాలను: Dr. K. Raghunath 1 Wood Lake Drive, Piscataway, NJ 08854 (201) 463-0876 కి పంపించండి. — సం॥.

**Telugu Association of North America**
**And Sri Venkateswara Temple, Pittsburgh, Pennsylvania**

PROUDLY PRESENT


# SRINIVASA KALYANAM

## (Wedding of Lord Balaji)

A DANCE DRAMA BY:

Dr. Vempati Chinna Satyam and Troupe from Kuchipudi Art Academy, Madras, India
at East Brunswick High School, Cranbury Road, East Brunswick, New Jersey

**ON JUNE 23, 1984, SATURDAY, AT 6 P. M.**





**A PROFESSIONAL BALLET TROUPE OF 28 ARTISTES WITH LIVE ORCHESTRA**
**EXOTIC DANCES—COLORFUL COSTUMES—ENCHANTING RHYTHMS**
**And SOUNDS OF INDIA**

## CAST:

Nattuvangam & Direction: Dr. Vempati Chinna Satyam–Written by: Mr. S.V. Bhujangaraya Sarma; Music Direction & Veena: Mr. P. Sangeeta Rao, Vocal: Mr. B. Gopalam, Mrs. D.V. Kanakadurga, Mr. T. Lokanadha Sarma, Violin: Mr. M. Sanyasi Rao, Flute: Mr. G. Nagarajan, Mridangam: Mr. S.R. Govindarajan, Make Up: Mr. Armugam, Light Effects: Mr. A.S. Gopalakrishnan, Art: Mr. G. Parthan

Srinivasa & Vishnu: Miss Shobha Natarajan; Padmavathi, Lakshmi, Milkmaid: Miss M. Sasikala; Siva: Mr. Madhavapeddi V.N. Murthy; Parvati & Fortune Teller: Mrs. Bala; Bhrigu, Cholaraju, Akasaraju: Mr. V. Rathaiah Sarma; Narada: Mr. Hari Rama Murthy; Vakula: Mrs. C. Durga Devi; Rishis: Mr. Vedantham Ramu & Mr. Mahankali S.R. Murthy; Rishis & Cow: Mr. Radheshyam & Mr. C. Ramamurthy; Sakhis: Miss S. Indira & Miss A. Kamala; Sakhis & Calf: Miss P.A. Padmavathi & Miss S. Radha; Brahma & Bharani Devi: Miss M. Nalini Devi, Child Krishna: Miss Bindumadhavi Gutti.

**DONATION: Adult–$25, $15, $10; Child–$15, $10, $5, All Seats Reserved**

**Checks to TANA Cultural Fund (Tax Deductible)** **For Information Call: (201) 873-2420, (212) 886-4647**

**Tickets are also available until June 15, 1984** at *Taj Mahal Boutique*, Stelton Road, S. Plainfield, New Jersey; *Raj Trading Company*, Bowne Street, Flushing, New York; *Ali Appliances*, Jackson Heights, New York

**ALSO SPONSORED BY: BHARAT AID SOCIETY, TAMIL SANGHAM AND OTHER MAJOR ASIAN INDIAN ASSOCIATIONS.**

**DIRECTIONS:** New Jersey Turnpike to Exit 9 to Route 18 East (South)–Garden State Parkway to Exit 130 to Route 1 South to Route 18 East (South)–287 to Route 1 South to Route 18 East (South)

On Route 18 exit to Cranbury Road towards Cranbury–Keep to Right–At first light make a left into the school.

THIS NORTH AMERICAN TOUR IS JOINTLY SPONSORED BY TELUGU ASSOCIATION OF NORTH AMERICA AND S.V. TEMPLE, PITTSBURGH, PA.